www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 08 | మే | 2025
పేజీలు 8

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు భేష్



**వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పేద వర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోత్సహించాల్సిందేనని

మిగతా 2లో..

# ముదురుతున్న ఇందిరమ్మ ఇండ్ల లొల్లి



**-వారు సరే అంటేనే ఇండ్లు**
**-నిబంధనలకు తూట్లు**

ప్రజాపక్షం/ఖమ్మం : గ్రామాల్లో ఇందిరమ్మం ఇండ్లపై లొల్లి రోజు రోజుకు ముదురుతుంది. ఇందిరమ్మ గ్రామ కమిటీలు సిఫారసు చేసిన పేర్లను సైతం పట్టించుకోవడం లేదని అధికారులకు పార్టీ నాయకులు ఇచ్చిన జాబితాలో ఉన్న పేర్లకే అవకాశం లభించనుందన్న నేపథ్యంలో నేతల చుట్టూ కొందరు తిరుగుతుండగా మరి కొందరు అధికారులను నిలదీస్తూ తమను ఎందుకు లబ్దిదారులుగా ఎంపిక చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. మొదట ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికకు సంబంధించి ఎల్1, ఎల్ 2, ఎల్ 3 పద్దతిలో ఎల్ 1లో ఉన్న వారికి తొలి దశలో

మిగతా 2లో..

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- అర్హుల చెంతకే ప్రభుత్వ పథకాలు**
**-మంత్రి పొంగులేటి**





ప్రజాపక్షం/భద్రాచలం : రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఏజెన్సీ ప్రాతంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభించడంతో పాటు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా చర్ల మండల పరిధిలోని సుబ్బంపేటలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సన్నబియ్యం లబ్దిదారుడు వాసం ముసలయ్య ఇంట్లో ఆయనతో పాటు పలువురు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం

మిగతా 2లో..

## నేడు జిల్లాలో నలుగురు మంత్రుల పర్యటన

**-వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన**
**-కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం**

2లో

## దేశంలో యుద్ధ వాతావరణం

**-తీరు మార్చుకోని మోడీ**
**-హామీలపై ప్రజల్లో సన్నగిల్లుతున్న విశ్వాసం**
**-సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం**




ప్రజాపక్షం/ఖమ్మం : పహల్గాం దాడి తర్వాత దేశంలో యుద్ధ వాతావరణం నెలకొందని సరిహద్దుల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంటుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దానిని తుద ముట్టించాల్సిందేనని ఆయన తెలిపారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం బెజవాడ రవి అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ మోడీ ఆలోచనలో ఎటువంటి మార్పు లేదని

మిగతా 2లో..



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





(మొదటిపేజీ తరువాయి)

చేశారు. అనంతరం చర్ల లక్ష్మీకాలనీలో రూ.1కోటి 16 లక్షలతో వ్యయంతో నిర్మించిన నూతన గ్రంధాలయ భవనాన్ని మంత్రి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అదే విధంగా తేగడలో ఇందిరమ్మ ఇళ్లకు శంకు స్థాపన చేశారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్నబండి రేవు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసి సిసి రోడ్డును ప్రారంభించారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని సింగవరంలో హై లెవల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే విధంగా భద్రాచలం మండల పరిధిలోని చర్లరోడ్‌లో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తాతగుడి సెంటర్‌లోని గ్రంధాలయ భవన సముదాయంలో ఐటిడిఏ నిధులతో నిర్మించిన రీడింగ్ హాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయని, ప్రజలకు ఇచ్చిన మాటలను తూచతప్పకుండా నిలబెట్టుకుంటుందని అన్నారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మాయ చేసేందుకు కొందరు ఎదురు చూస్తున్నారని, అలాంటివారి మాటలు నమ్మవద్దన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాలు, దళిత,గిరిజన, మైనార్టీ నిరుపేదలు లబ్దిపొందుతున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపడతామని, లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ గృహాన్ని నిర్మించి ఇచ్చే బాధ్యత తనదే అని అన్నారు. ఏజెన్సీలోని అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామని, రోడ్లు, డ్రైన్లు, తాగు,సాగు నీరు, విద్యుత్ వంటివాటిని నిరంతరం అందిస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గ్రంధాలయాలను ఉపయోగించుకుని అనేక మంది చదువుకుంటున్నారని, వారు చదువుకునేందుకు మరింత సౌకర్యవంతమైన పరిస్థితులు తీసుకొచ్చేందుకు నూతన గ్రంధాలయాలను అన్ని హంగులతో అందుబాటులోనికి తెచ్చినట్లు చెప్పారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, ఈ ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికీ న్యాయం చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, పిఏ పిసి చైర్మన్ రవికుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, ఏఎస్‌పి విక్రాంతి కుమార్ సి ంగ్, ఆర్డిఓ దామోదర్ రావు, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీ నారాయణ, హౌసింగ్ పిడి శంకర్, తహశిల్దార్‌లు, ఎంపిఓలు, ఇదర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# దేశంలో యుద్ధ వాతావరణం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల గురించి కాకుండా సంపన్న వర్గాల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులకు సంబంధించి పని దినాలు తగ్గించడం, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలో నెలకొన్న ఉద్రిక్తతను మత ఉన్మాదులు అవకాశంగా తీసుకోకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రభుత్వం పట్ల విశ్వసనీయత సన్నగిల్లుతుందని హేమంతరావు తెలిపారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే రైతు రుణమాఫీ, రైతు భరోసా విషయంలో ప్రభుత్వం లక్ష్యం దిశగా పని చేయలేదన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే కేవలం 40 శాతం మాత్రమే రుణమాఫీ పూర్తయినట్లు తెలుస్తుందని హేమంతరావు అన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో వేశామని చెబుతున్నప్పటికీ అది కూడా అమలు కాలేదన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న జాప్యం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన తెలిపారు. కోతలు విధించడంతో పాటు కొనుగోళ్లలో లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయని భవిష్యత్తులో ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హేమంతరావు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు సంబం ధించి కేంద్ర ప్రభుత్వం పని దినాలను తగ్గించిందని సగానికి పని దినాలు తగ్గించడం వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రైతు బీమా, పంటల బీమా విషయంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పంటల బీమా అమలు కాకపోవడం శోచనీయమన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఇతరత్రా కారణాలతో పంటలు నష్టపోవడం జరుగుతుందని బీమా వర్తించక రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని హేమంతరావు తెలిపారు. శత వసంతాల సిపిఐ ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని ఈ మహాసభకు 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. ముగింపు సభకు ముందు మండల, జిల్లా, రాష్ట్ర జాతీయ మహాసభలు జరగనున్నాయని నిర్ణీత తేదీల్లో ఖమ్మంజిల్లాలోని అన్ని మండల మహాసభలను పూర్తి చేయాలని హేమంతరావు స్పష్టం చేశారు. కార్యక్రమాల నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టగా మహాసభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల భవన శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** నేడు నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మంత్రుల పర్యటన కు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. డిప్యూటీ సిఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే ఎనిమిదిన జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంటు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన, పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధత కావాలని, సంబంధిత పూర్తి వివరాలతో హాజరు కావాలని ఆయన సూచించారు. జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, స్టాఫ్, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్దం చేసుకుని వివరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, వైద్య శాఖ ఈఈ ఉమామహేశ్వరరావు, వైద్య శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో నలుగురు మంత్రుల పర్యటన

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సహా నలుగురు మంత్రులు గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల భవన శంకుస్థాపన కార్యక్రమంలో వీరు పాల్గొననున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. రఘునాథపాలెం మండలం బల్లేపల్లి శివారులో ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి ఖమ్మం సమీకృత కలెక్టరేట్‌కు చేరుకుని అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహిస్తారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు భేష్

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురు కళ్ళతో కవలలు ఉన్న పాల్వంచ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన జూపల్లి పల్లవి అనే గర్భిణీకి వైద్య చరిత్రలోనే ఆరుదినదిగా నార్మల్ డెలివరీ చేసి అబ్బుర పర్చారు. వైద్య చరిత్రలోనే ఇది నార్మల్ డెలివరీగా రికార్డు నమోదు చేసుకుంది. పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో చోటు చేసుకున్న ఈ అరుదైన డెలివరీపై బుధవారం స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. డెలివరీ చేసిన మిడ్వైఫ్ సుజాత, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి, నిత్యం ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ పేదలకు వైద్యం అందించడానికి, ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుతున్న డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్‌ఎంఓ డాక్టర్ సోమరాజుదొర లను ఎమ్మెల్యే అభినందించారు. తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన అరుదైన డెలివరీ ప్రక్రియ సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆసుపత్రుల వైపు మళ్లించేందుకు దోహద పడుతుందని ఎమ్మెల్యే కూనంనేని పేర్కొన్నారు.

# ముదురుతున్న ఇందిరమ్మ ఇండ్ల లొల్లి

(మొదటిపేజీ తరువాయి)

ఎల్ 1 జాబితాలో ఉన్న వారికి అవకాశం కల్పిస్తామని చెప్పినప్పటికీ ఇప్పుడు ఆ మాటలకు తిలోదకాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఎల్1, ఎల్2, ఎల్ 3 అనేవి లేకుండా కొందరు నేతల సిఫారసుతో జాబితాలను రూపొందిస్తున్నారని ఇందులో అనర్హులకు చోటు దక్కుతుందని ఆరోపణలు వినవస్తున్నాయి సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యతనిస్తామని ప్రభుత్వం చెప్పడంతో పాటు ఆదాయాన్ని, ఆస్తులను పరిగణలోకి తీసుకుంటామని చెప్పిన మాటలు క్షేత్రస్థాయిలో బేఖాతార్ అవుతున్నాయి. నిరుపేదలకు చెందాల్సిన ఇందిరమ్మ ఇండ్లు సంపన్న వర్గాలకు చేరుతున్నాయని దీనిపై ప్రభుత్వం ఆలోచన చేయాలని పేదలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో ఆందోళనలు జరుగుతున్నాయి. అధికారులు పరిశీలనకు వెళ్లినప్పుడు నిలదీతలు ఎక్కువవుతున్నాయి. గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేయడం, అధికారుల వాహనాలను అడ్డుకోవడం, మండల కార్యాలయాల ఎదుట ఆందోళనలు నిర్వహించడం తరచూ జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులకు సంబంధించి పునరాలోచన చేసి నిరుపేదలకే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

# అనుమానాస్పద స్థితిలో పశువులు మృతి



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** అనుమానాస్పద స్థితిలో ఆవులు మృతి చెందిన సంఘటన ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక రైతులు, వైద్యాధికారి తెలిపిన వివరాల ప్రకారం... చింతపల్లి గ్రామానికి చెందిన రైతుల పశువులను రోజు వారి లాగే మేతకు విడిచిపెట్టారు. వేసవి కాలం కావడంతో పశువుల కాపరి లేకుండానే వాటిని మేతకు విడచి పెట్టారు. గ్రామంలోని ఓ రైతు పొలం వద్ద ఆరు ఆవులు కిందపడిపోవడంతో గమనించిన రైతులు వెంటనే మండల వైద్యాధికారి హరీష్‌కు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆయన ఘటన స్థలానికి చేరుకుని చావు బతుకుల్లో ఉన్న మూడు ఆవులకు వైద్యం చేసి బతికించారు. మరో మూడు ఆవులు అప్పటికే మరణించినట్లు ఆయన తెలిపారు. విషతుల్యమైన ఆహారం లేదా నీరు తాగడం వల్లే ఈ సంఘటన జరిగిందని, పోస్టుమార్టం తో మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందని పశు వైద్యాధికారి హరీష్ తెలిపారు.

# పోలీస్ సిబ్బందికి బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టంపై శిక్షణ

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఆటోమేటెడ్ మల్టీ మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టం (ఏఎంబిఐఎస్) అనేది నేరం జరిగిన ప్రదేశాల నుండి నేరస్తుల వేలిముద్రలు , అరచేతి ముద్రలు, ఐరిస్ స్కాన్ డేటా ఆధారంగా నేరాలను గుర్తించడానికి ఒక అధునాతన నేర గుర్తింపు వ్యవస్థ అని క్లూస్ టీమ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందికి ఏఎంబిఐఎస్ యొక్క సాంకేతికత పరిజ్ఞానాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు ఒక రోజు శిక్షణ తరగతులు పోలీస్ శిక్షణ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఫింగర్ ఇంప్రెషన్, పామ్ ప్రింట్ ముద్రలను ఉపయోగించి నేరస్తులను గుర్తించడానికి తెలంగాణ పోలీసులు ఏఎఫ్ఐఎస్ (ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం)ను ఉపయోగిస్తున్నారు. కొత్త క్రిమినల్ ప్రోసీజర్ (ఐడెంటిఫికేషన్)యాక్ట్ 2022 అమల్లో భాగంగా తెలంగాణ పోలీసులు తన సాంకేతికతను ఆటోమేటెడ్,మల్టీమోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టంకు అప్‌గ్రేడ్ చేశారని తెలిపారు. పోలీస్ పెట్రోలింగ్ బృందం మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ఉపయోగించడం ద్వారా అనుమానితుడికి నేర చరిత్రలు ఉన్నాయా లేదా అనేది అక్కడికక్కడే నిర్ధారించగలదని తెలిపారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రల ఆధారంగా నేరాన్ని గుర్తించడంతో పాటు ఈ విధానం 100 శాతం ఖచ్చితత్వంతో నేరస్తులను గుర్తించడంలో సహాయపడుతుందని తెలిపారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రల ఆధారంగా నేరాన్ని గుర్తించడంతో పాటు ఈ విధానం 100 శాతం ఖచ్చితత్వంతో నేరస్తులను గుర్తించడంలో సహాయపడుతుందని తెలిపారు.

# లక్ష్మీనారాయణ ఆదర్శప్రాయుడు

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడిన సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి చింతనిప్పు లక్ష్మీనారాయణ ఆదర్శప్రాయుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. మండల పరిధిలోని చిన్నమునగాలలో బుధవారం లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా హేమంతరావు మాట్లాడుతు పార్టీ అభివృద్ధికి ఆయన ఎంతో కృషిచేశాడని కొనియాడారు. పార్టీ విస్తరణే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయనను ఎదుర్కొనలేక కొంతమంది ఆయనను అక్రమంగా హత్యానేరం కేసులో ఇరికించడంతో రెండు సంవత్సరాలు జైలుజీవితం సైతం గడిపారని తెలిపారు. పార్టీ పిలుపుమేరకు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఆయన పాత్ర ఎనలేనిదని స్పష్టం చేశారు.



ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా నాయకులు యర్రా బాబు, దొండపాటి రమేష్, మండల నాయకులు సుదర్శన్, సామ్‌సంగ్, రాంబాబు, సొసైటి చైర్మన్ చెరుకుమల్లి రవి, పరిటాల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

**ప్రజాపక్షం/ తల్లాడ :** అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ అన్నదాతలు రోడ్డెక్కి నిరసన తెలిపారు. తల్లాడ మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షంతో అపార నష్టాన్ని మిగిల్చింది. మండలంలో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షార్పణం కావడంతో రైతులు బోరుమన్నారు. ప్రభుత్వం తమ ధాన్యాన్ని ఖరీదు చేయాలని, గన్ని సంచులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్రీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈసందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో జరుగుతున్న నిర్లక్ష్యం వల్లనే పంట నీటి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, గన్ని సంచులు, పరదాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. గత నెలరోజులుగా రైతులు రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోసుకుని నానా తంటాలు పడుతుంటే ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిగింజ కొంటాం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ మాయ మాటలతో రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యారని, రాజకీయ పలుకుబడి ఉంటేనే కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తేమ



పేరుతో ఐదు నుండి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని, లేనిపక్షంలో రహదారులను దిగ్బంధించి వంట వార్పు కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ సురేష్ అక్కడికి చేరుకుని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 20వేల గన్ని సంచులు, నాలుగు లారీలు బుధవారమే పంపిస్తామని, మూడు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, పులి కృష్ణయ్య, షేక్. మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, కట్ట దర్గయ్య, ఏలూరు చలపతిరెడ్డి, ఐలూరి సత్యనారాయణరెడ్డి, జంగం కృష్ణారెడ్డి, కర్నాటి కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలి



**- వరంగల్‌క్రాస్‌రోడ్ సిపిఐ శాఖ డిమాండ్**
**- పరిస్థితిని పరిశీలించి బాధితులకు పరామర్శ**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల డిబిఆర్‌నగర్ 2,3లోని కాలనీలను అక్కడి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వర్ష బీభత్సంతో కలిగిన నష్టాన్ని బాధితుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే రవి అనే వ్యక్తి ఆటో చెట్టు పడి డ్యామేజ్ కాగా పరిశీలించారు. ఎక్కువ శాతం నిరుపేదలు ఏర్పాటు చేసుకున్న రేకులు గాలి వేగానికి లేచిపోయినట్టు బాధితుల గోడు వెల్లబోసుకున్నారు. ఈ పరిస్థితులపై సిపిఐశాఖ ఆధ్వర్యంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ట్రాన్స్కో ఏఈ జిల్లా ప్రభాకర్‌రావులను కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ..అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన ప్రభుత్వం నుంచి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిపిఐ పార్టీ తరుపున అండగా ఉంటామని బాధితులకు భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, నాయకులు దండి రంగారావు, అశోక్‌రెడ్డి, లగిశెట్టి రమేష్, బూరెల శ్రీను, మేళ్లచెర్వు గురవయ్య, ఇరు కాలనీల సిపిఐ సభ్యులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ మధిర :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నర్సింహారావు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో రైల్వే ప్రైవేటీకరణను ఆపాలని, దేశవ్యాప్త సమ్మెను జయప్రదంచేయాలని మధిర రైల్వే స్టేషన్ మాస్టర్ సుధీర్‌బాబుకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శీలం నర్సింహారావు మాట్లాడుతూ కార్మికులు కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక హక్కుల చట్టాలను మోడీ సర్కార్ తుంగలోకి తొక్కి నాలుగు కోడ్‌లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో చేస్తున్న కార్మికుల హక్కుల హరించే విధంగా పాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వానికి సంఘటిత, అసంఘటిత కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని, దీనిలో భాగంగా 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్ట్ కార్మిక నాయకుడు గద్దల వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, మేరి, జ్యోతి, జయమ్మ, దివ్య, అఖిల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలపోలు రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రం పరిశీలన

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలో ఏదులాపురం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయశాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఏమైన లోటుపాట్లు కలుగుతున్నాయా?అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి వచ్చిన రైతుల ధాన్యానికి బస్తాలు, పట్టాలు ఇవ్వాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని తక్షణం కాంటా వేసి లారీల ద్వారా సరుకును తరలించాలే చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాక ఏడిఈ సరిత, ఇంచార్జ్ ఏఓ నాగేశ్వరరావు, సొసైటి అధ్యక్షులు జర్పుల లక్ష్మణ్‌నాయక్, మాజీ పాలేరు ఆత్మకమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలతోనే ఇంటికి పరిపూర్ణత

**ప్రజాపక్షం/ మధిర :** ఆడ పిల్లలతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుందని మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్ అన్నారు. మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా లడకబజార్‌లో నివాసముంటున్న షేక్.సుభాని, కరిష్మాలకు ఆడ పిల్ల జన్మించటంతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ అందించి శాలువాతో సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఆడ పిల్లను మగ పిల్లలతో పాటు సమానంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి, సూపర్‌వైజర్లు కె.జ్యోతికుమారి, టి.సుజాత కుమారి, అన్నపూర్ణ, సత్యవతి, వార్డు ఆఫీసర్ షేక్ గేషాబేగం, ఆశా వర్కర్ ముంతాజ్, ఎఎన్ఎం వై.లక్ష్మీ , హెల్త్ సూపర్‌వైజర్లు సుబ్బలక్ష్మీ , లంకా కొండయ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# రైతు వేదికలో కరెంట్ లేక రైతుల ఇబ్బందులు

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మండల పరిధిలోని రాయపట్నం రైతు వేదికలో కరెంట్ లేక రైతులు అల్లాడిపోతున్నారు. గ్రామం మొత్తం కరెంట్ ఉన్నా రైతు వేదికలో కరెంట్ లేకపోవడంతో ఉక్కపోతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం రాయపట్నం, ఇల్లూరు, దేశినేనిపాలెం గ్రామాల నుండి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన రైతు నమోదుకు రాయపట్నం రైతు వేదికకు వచ్చిన రైతులు కరెంట్ లేకపోవడంతో ఫ్యాన్లు తిరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతు నమోదు కార్యక్రమంలో సర్వర్లు సరిగా పనిచేయకపోవడంతో ఎక్కువ మంది పేర్లు నమోదు చేయలేకపోతున్నారని, దీంతో పదేపదే రైతు వేదిక వద్దకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎండకాలం కావటంతో బాగా ఉబ్బతీస్తుండటంతో అసౌకర్యంగా ఉందని రైతులు వాపోతున్నారు. గ్రామంలో కరెంట్ ఉన్నా రైతు వేదికలో కరెంట్ లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల కేంద్రం ఎర్రుపాలెం బిసి కాలనీకి చెందిన సయ్యద్ రిజ్వాన తన నివాస గృహాన్ని కూల్చివేసి ఆక్రమించిన ఆక్రమదారుల్ని తొలగించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ మన్నే ఉషాశారదకు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ మండల కేంద్రం ఎర్రుపాలెం బిసి కాలనీలో సయ్యద్ రిజ్వాన గత కొన్ని సంవత్సరాల నుండి నివాసముంటుందని తెలిపారు. గత కొన్ని నెలల క్రితం భార్యాభర్తలకు మనస్పర్ధలు కలిగి రిజ్వాన తన పుట్టింటికి వెళ్లగా వారు లేని సమయాన్ని చూసి ఇంటిని కూల్చి వేసి ఆక్రమించుకున్నారని, ఆక్రమణదారులను వెంటనే తొలగించి రిజ్వానకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్‌రావు, గొల్లపూడి పెద్దకోటేశ్వరరావు, నల్లమోతు హన్మంతరావు, దూదిగం బసవయ్య, బాధితురాలి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# టిపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టిఐ కన్వీనర్‌గా మండల వాసి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టిఐ కన్వీనర్‌గా మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యులు కోన చంద్రశేఖర్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కోన చంద్రశేఖర్‌గుప్తా గతంలో ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. తన నియామకానికి సహకరించిన డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లకు చంద్రశేఖర్‌గుప్తా కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు వేంకటేశ్వరుని దర్శనానికి మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని సందర్శిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిలిపారు. గురువారం ఉదయం 7.30గంటలకు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దర్శనానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రానున్నట్లు , కాంగ్రెస్ శ్రేణులు అధికసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తుదారులందరికి రుణాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తుదారులందరికి రుణాలు ఇవ్వాలని అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) మండల కార్యదర్శి ఎస్.కె చాంద్ పాషా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం సివిల్ స్కోర్ తో ముడి పెట్టటం నిరుద్యోగులను మోసగించినట్టేనని విమర్శించారు. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగుల నుండి స్వయం ఉపాధి కోసం దరఖాస్తులు కోరిందని, రాష్ట్ర వ్యాప్తంగా 16.50 లక్షల మంది ప్రభుత్వం కి దరఖాస్తులు చేసుకున్నారని, అందరికి రుణాలు మంజూరు చేస్తామని చెప్పిన పాలకులు ప్రభుత్వం, సిబిల్ స్కోర్ పేరుతో, బ్యాంక్ షూరిటీ పేరుతో, బ్యాంక్ డిపాజిట్ పేరుతో, అడ్డమైన నిబంధనల పేరుతో యువ వికాసం రుణాలు ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తూ నిరుద్యోగ యువత తో ప్రభుత్వం ఆడుకుంటుందని, ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం ని ప్రభుత్వంమే నీరు గార్చిందని, కొత్త నిబంధనలు పెట్టి నిరుద్యోగులను ఉపాధి లేకుండా చేస్తున్నారని, దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఈ పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకంలో రాజకీయ జోక్యం లేకుండా నిరుపేదలను గుర్తించి వారి ఆర్థిక తోడ్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

## జన్విత్ క్రిసోలైట్‌ను ఆశీర్వదించిన మాజీ జెడ్‌పిటిసి దంపతులు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని సోంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బర్ల జోషి, వినిత దంపతులు ముద్దుల కుమారుడు జన్విత్ క్రిసోలైట్‌ను బూర్గంపాడు మండల మాజీ జెడ్‌పిటిసి దంపతులు కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు వారి స్వగృహంలో ఆశీర్వదించారు. ఇటీవల జన్విత్ క్రిసోలైట్ అన్న ప్రాసన వేడుకలు నిర్వహించగా, ఆ రోజు బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవం సందర్భంగా అన్న ప్రాసన వేడుకకు హాజరు కాలేదని తెలిపారు. ఈకార్యక్రమంలో సోంపల్లి గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోరెం శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ తోకల అనిత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దనుగూరి నాగేశ్వరరావు, కనుకు సీతయ్య, నస్కూరి అరవిందస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్ల పుట్టటం వరం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఆడ పిల్ల పుట్టటం వరంలాంటిదని ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి అన్నారు. మండలంలోని బుద్ధారం లో మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లలు పుట్టిన ఇళ్లకు బుధవారం వెళ్లి చినారులను ఆశ్వీరదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. సర్టిఫికెట్ ను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహాన కల్పిస్తే, అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు. వారి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. చెరువుమాధారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుకలు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలంలో సూపర్వైజర్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచరు ప్రమీలా, నాగమణి, ఆయా లు, తలిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సంత వేలం రూ.1.56లక్షలు

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట మున్సిపాల్టీ పరిధిలోని వారపు సంత వేలం నిర్వహణ బుధవారం నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో కమీషనర్ సుజాత వేలంను ప్రారంభించగా సంత వేలం రూ.1.56 లక్షలకు కాంట్రకోట ఉదయ్‌కుమార్ దక్కించుకున్నారు. గత ఏడాది రూ.82,500 వేలం వెళ్లగా ఈ ఏడాది అదనంగా రూ.73,500కు వెళ్లింది. దీంతో పాటు సంత మార్కెట్‌లోని మార్కెట్ గదులు రూ.45100కు కట్టా రాంబాబు దక్కించుకున్నారు. అశ్వారావుపేట మున్సిపాల్టీగా ఏర్పడిన తర్వాత మొట్టమొదట విడతలుగా సంత వేలం పాట జరిగింది. పేరాయిగూడెంల సమీపంలో గల కొబ్బరి తోటను కూడా అదనంగా వేలం నిర్వహించడంతో రూ.73వేలకు దామెరశెట్టి ఫణింద్రకుమార్ దక్కించుకున్నారు. మొత్తం వేలం ద్వారా మున్సిపాల్టీకి రూ.2,74,100 ఆదాయం వచ్చినట్లు కమీషనర్ సుజాత తెలిపారు.

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

**నీటి ఎద్దడి నివారణకు 8.92కోట్ల డిఎంఎఫ్టి నిధులు మంజూరు**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చేపెట్టాలనే లక్ష్యంతో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. కూనంనేని ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో నీటి సమస్య పరిస్కారంకోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ డిఎంఎఫ్టి ద్వారా రూ.8.92 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వలు జారీ అయ్యాయి. ఈ నిధులతో ట్యాంకులు, పంపు హౌజులు, సంపులు, నూతన పైపు లైన్లు, పైపులైన్ల మరమ్మత్తులు, బోర్లు ఏర్పాటు చేయనున్నారు. కోయగూడెం, సోలెంగుంపు, శేషయ్య గుంపు, ఉప్పరిగూడెం, నర్సింహసాగర్, నారంగ్ తండా, నిమ్మలగూడెం, సింగభూపాలెం, పెనుబల్లి, సాటివారిగూడెం, కరిగేట్టు, సరెకల్లు గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిస్కారం కోసం రూ.2.92కోట్లు మంజూరుకాగా, చుంచుపల్లి మండలానికి రూ.1.70కోట్లు, సుజాతనగర్ మండలానికి రూ.1.40కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలానికి రూ.1.53కోట్లు, పాల్వంచ మండలానికి రూ.1.37 కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 71పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. డిఎంఎఫ్టి ద్వారా మంజూరైన రూ.8.92కోట్ల విలువచేసే పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేస్తామని, కాలకతీతంగా ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిస్కారంకోసం కృషి జరుగుతోందని, ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టి ప్రజల నీటి కస్టాలు తీర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంజూరైన రూ.8.92 పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్య ఉండదని కూనంనేని స్పష్టం చేశారు. నీటి సమస్య పరిస్కారంకోసం పెద్దమొత్తంలో నిధులు రాబట్టడం పట్ల కూనంనేని ప్రజల నుంచి హర్షం వ్యక్తం చేశారు.

## వలస ఆదివాసీలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయండి

**సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** రెండు దశాబ్ధాలకుపైగా పెనగడప అటవీ ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామపంచాయతి పరిధిలోని పాలవాగు, జగ్గారం, మర్రిగూడెం, గడ్డిగుట్ట ఆదివాసీ గ్రామాల ప్రజల సమావేశం బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా వలస ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. ఇతర రాష్ట్రాలనుంచి దశాబ్దాల క్రితం గిరిజన ఆదివాసీలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, వీరికి రెవిన్యూ శాఖా ద్వారా ధ్రువీకరణ పత్రాలు జారిచేయండంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. జిల్లాలో 150కి పైగా ఆదివాసీ గూడేలు ఉన్నాయని, వీరిని స్థానికులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని, వీరు విదేశీయులు కాదన్నారు. ఆదివాసీ గ్రామాల్లో వారికి కావాల్సిన త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలతో పాటు వైద్య సదుపాయం అందుబాటులోకి తెచ్చేవిదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడాల సుధాకర్, కట్టా ఉదయ్, మన్నే వీరభద్దరావు, లక్ష్మణరావు, మన్నే మనోజ్ కుమార్, ఆదివాసీలు ముడివి భీమా, ముడివి చుక్కయ్య, చోడేమ్ భీమా, బాలరాజు, కొమరం భీమా, పద్దం నంద, పొడెం చందు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్‌కి సన్మానం



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియా సింగరేణి హాస్పిటల్ కి విచ్చేసిన సీఎంఓ డాక్టర్ టి కిరణ్ రాజ్ కుమార్ కి గుర్తింపు సంఘం ఏఐటియుసి మణుగూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం హాస్పటల్లో నెలకొన్న సమస్యలు, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించాలంటూ ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ ఎంవి రామ నరసయ్య ఆధ్వర్యంలో సీఎంఓకి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా మణుగూరు ఏరియాలో గైనకాలజిస్ట్ లేకపోవడం వలన మహిళలు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మణుగూరు నుండి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి వెళ్లి రావాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇది క్షేమం కూడా కాదని వెంటనే గైనకాలజిస్ట్ ని నియమించాలని. యువ కార్మికులు ఏరియాలో పనిచేస్తున్నారని, వారి పిల్లలు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున వెంటనే పిల్లల డాక్టర్ (చిల్డ్రన్ స్పెషలిస్ట్)ను నియమించాలని, ఫిజియోథెరపీ కొరకు ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేయాలని, ఫిజియోథెరపీ రూమ్ లో అన్ని పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. రిటైర్మెంట్ అయిన కార్మికులకు అన్ని రకాల మెడిసిన్లు కంపెనీ హాస్పిటల్‌లో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ మేకల ఈశ్వర రావు, శనిగరపు కుమారస్వామి, దండు విజయ్ కుమార్, గద్దం రవికుమార్, ఎం. కిషోర్ బాబు, భీమ్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలతోనే నీటి సంరక్షణ

**ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు**



**ప్రజాపక్షం/మణుగూరు:** వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు గడ్డపార చేతపట్టి తన సిబ్బందితో కలిసి నీరు నిల్వలు ఉండే ప్రాంతంలో మూడు అడుగుల మేర ఇంకుడు గుంత తవ్వేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. ప్రధానంగా పల్లపు ప్రాంతం, బోరు బావి, చేతి పంపుల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తే నీరు భూమిలోకి ఇంకి వేసవి కాలంలో కూడా నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు నేల స్వభావాన్ని బట్టి, పరిసరాలను బట్టి, నీటి లభ్యతను బట్టి గుంతల పరిమాణాన్ని నిర్ణయించుకోవాలని తెలిపారు.

# జోరుగా ఐపిఎల్ బెట్టింగ్‌లు..?

**- వేల రూపాయలు చేతులు మారుతున్న వైనం**
**- ఐపిఎల్ బెట్టింగ్‌ల్లో చిత్తవుతున్న యువకులు**





**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** క్రీడల్లో ఎంతో ప్రాముఖ్యతను చాటుకున్న క్రికెట్ క్రీడ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు క్రికెట్ పోటీలకు ఆసక్తి చూపుతున్నాయి. క్రికెట్ పోటీల్లో భారత యువకులు రాణించేందుకు ప్రభుత్వాలు ఎన్నో కోచింగ్ సెంటర్లు పెట్టి యువకులను క్రీడల వైపు మళ్లిస్తుంటే కొందరు క్రికెట్ పోటీల పేరుతో బెట్టింగ్‌లకు తెర లేపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేంవత్‌రెడ్డి ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాముఖ్యతనిచ్చి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రభుత్వం నగదు ప్రోత్సాహం కల్పిస్తూ యువతీ యువకులను ప్రోత్సహిస్తుంది. ఇటీవల ఆస్ట్రేలియాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మహిళ క్రికెట్ జట్టులో ఉత్తమ ఆటను కనబర్చిన త్రిషను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కోటి రూపాయల నగదు బహుమతి అందించారు. దేశవ్యాప్తంగా మార్చి 22న మొదలైన ఐపిఎల్ టి20 క్రికెట్ పోటీల్లో ప్రపంచంలోని అన్ని దేశాల నుండి క్రీడాకారులు ఆడుతున్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో యువకులు ఐపిఎల్ టి20లో ఆడే జట్లపై ఆన్‌లైన్ బెట్టింగులు పెట్టి మోసపోతున్నారు. ముఖ్యంగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, చైన్నై సూపర్ కింగ్స్, సన్రైజర్స్ హైద్రాబాద్ తదితర జట్లపై ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లు పెట్టి యువకులు మోసపోతూ కుటుంబ సభ్యులను మనవేదనకు గురి చేస్తున్నారు. ఇటీవల కూసుమంచి మండలంలో చేగమ్మ గ్రామంలో యువకుడు ఐపిఎల్ బెట్టింగ్‌తో ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. గత సంవత్సరం ఐపిఎల్ బెట్టింగ్‌లో పిండిప్రోలు గ్రామానికి చెందిన ఓ యువకుడు రూ.5లక్షలు నష్టపోయినట్లు తెలిసింది. మండలంలో ఎక్కువగా మాదక ద్రవ్యాలకు, మద్యానికి, గంజాయికి బానిస అవుతూ ఐపిఎల్ బెట్టింగ్ జూదానికి కాలు దువ్వుతున్నారు. మండలంలోని పిండిప్రోలు, దమ్మాయిగూడెం, మేడిదేపల్లి, కాకరవాయి, బీరోలు, బచ్చోడు, కొక్కిరేణి, తిరుమలాయపాలెంతో పాటు పలు గ్రామాల్లో ఐపిఎల్ క్రీడలకు ఆన్‌లైన్ బెట్టింగ్‌లు పెడుతున్నట్లు సమాచారం. పోలీస్ నిఘా వ్యవస్థ ఐపిఎల్ బెట్టింగులకు అడ్డుకట్ట వేయాల్సి ఉండగా వారు పట్టించుకోకపోవడంతో యువకులు ఆన్‌లైన్ బెట్టింగుల్లో వేల రూపాయలు నష్టపోతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నివారించాలని యువకుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన సిపిఐ నేత అయోధ్య

**రాజపేట, విఠల్‌రావు నగర్ సింగరేణి ఎఫెక్ట్ ఏరియా గ్రామాల సమస్యలు మంత్రి దృష్టికి..**



**ప్రజాపక్షం/మణుగూరు:** తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య ఇల్లందు గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజపేట, విఠల్‌రావు నగర్ సింగరేణి ఎఫెక్ట్ ఏరియా గ్రామస్తులను తీసుకెళ్లి సమస్యలను మంత్రిగా దృష్టికి వివరించారు. మణుగూరు మండలం రాజపేట, విఠల్‌రావు నగర్, పీకే వన్, బాపనగుంట గ్రామాలు సింగరేణి ఎఫెక్ట్ ఏరియాతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మణుగూరు ఓసి ఎఫెక్ట్ ఏరియాతో ఇప్పటికే ప్రతి రోజు సింగరేణి బ్లాస్టింగ్ తో ఇళ్ళు దెబ్బతిన్నాయని, గోడలు బీటలు వారి క్రాక్‌లు వచ్చాయని, దుమ్ము ధూళి ఇండ్ల మీద పడడం, చెట్ల మీద పడడంతో మంచినీరు కూడా కాలుష్యం అయిపోయిందని, ప్రతి రోజు గ్రామాలలో ఏదో ఒక సమస్యతో వ్యక్తి ప్రజల రోగాల బారిన పడి ఆసుపత్రిలో పాలవుతున్నారని , ఈ ఏరియాలలో సింగరేణి కోసం భూములు ఇచ్చే రైతుల ఇల్లు కూడా ఉన్నాయని, కేవలం 50 మీటర్ల దూరం నుండే మా గ్రామ పక్క నుంచి సింగరేణి ఎఫెక్ట్ జరుగుతుందని, ఇంత దగ్గరగా బ్లాస్టింగ్ జరిగితే ఈ గ్రామాలలో మేము ఎలా జీవించాలని వారు అన్నారు. ఒక కిలోమీటర్ దూరం నుంచే బ్లాస్టింగ్ జరిగితే ఇండ్లు ఊగిపోతున్నాయని, అలాంటిది 50 మీటర్ల దూరంలో బ్లాస్టింగ్ జరిగితే మేము ఎలా నివసించగలమని, కావున తమరు సంబంధిత కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాకు కూడా పరిహారం ఇప్పించి, మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి, మమ్మల్ని కూడా ఆదుకోగలరని, మాకు న్యాయం చేయగలరని సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డిపుల్లారెడ్డి, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, రాజుపేట, విఠల్ రావు నగర్, గ్రామస్తులు ఐయితన బోయిన వెంకన్న, రావుల రాములు, బొజ్జ సదానందం, రాజయ్య, సతీష్, అనిత, సుజాత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**-పాలక మండలి ఏర్పాటు చేయడం వలన ఆలయాలు అభివృద్ధి చెందుతాయి: ఎంఎల్ఏ జారే**



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి శివాలయమునకు నూతన పాలక మండలినీ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటరమణ దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ సమీక్షంలో అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ అధ్యక్షలన వేద మంత్రోచ్చారణల నడుమ పాలక మండలి సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ జారే ఆదినారాయణ మాట్లాడుతూ పాలక మండలి కమిటీలు ఏర్పాటు చేయడం వలన ఆలయాలు అభివృద్ధి చెందుతాయని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పూజలు జాతరలు నిర్వహించుకొనుటకు పాలక మండలి ఎంతగానో ఉపయోపడుతుందని, పాలక మండలి ఉండటం వలన ఆలయాల్లో జరిగే ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలు సుదూర ప్రాంతాలకు ప్రజలకు చేరువ చేయడంలో పాలక మండలి ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆలయానికి చేరవలసిన మౌలిక వసతులు అభివృద్ధి కొరకు పాలక మండలి దోహపడుతుందన్నారు. నూతన పాలక మండలి ఛైర్మన్‌గా మల్లెల నరసింహారావు, వైస్ ఛైర్మన్‌గా గుజ్జా పూర్ణచందర్‌రావు, పాలక మండలి సభ్యులుగా రంజా బుచ్చమ్మ, నల్లబెల్లి వెంకటేశ్వర్లు, మాయ కృష్ణ, కిసరి కృష్ణ, వేముల వెంకటేశ్వరరావులను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, జిల్లా నాయకులు పరసా వెంకటేశ్వర్లు, రుంజ శ్రీను, చల్ల లక్ష్మ ణరావు, బోడ పద్మ, బానోతు భీముడు, దుబ్బాకుల రాము, కట్టా శివ, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 20న జరిగే సమ్మెను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ఇల్లెందు:** కేంద్రకార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపు మేరకు ఈనెల20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటీయూసీ జిల్లా, పట్టణ కార్యదర్శులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు ఇల్లెందు జీసీసీ హమాలీ కార్మిక సంఘం ఎఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం జీసీసీ మేనేజర్ నరసింహారావుకు సమ్మె నోటీస్ అందజేసి మాట్లాడారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు సమ్మెతో ప్రభుత్వానికి ఓ హెచ్చరిక పంపాలని అన్నారు. కేంద్రప్రభుత్వం పూర్తిగా కార్పోరేట్, పెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలమైనటువంటి చట్టాలను తెచ్చి పూర్తిగా కార్మికులను బానిసలుగా చేయాలనే ప్రరయత్నం చేస్తోందని ఆరోపించారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు త్యాగాలతో సాధించుకున్న 29చట్టాలను నాలుగుకోడ్‌లుగా మలచి కార్మిక హక్కులను కాలరాసే ప్రరయత్నం చేస్తూ మరోపక్క రైతులను పాలేరులుగా మలిచే ప్రయత్నం చేస్తోందన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజల బతుకులను భారంగా మలుస్తోందన్నారు. ఈ సమ్మెతోనైనా కేంద్రప్రభుత్వం దిగిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు బైరవైన సదానందం, ఇల్లందు హమాలీ సంఘం నాయకులు సొడబోయిన రామ్మూర్తి, పెంద్యాల వీరన్న, వెంకటస్వామి, రాయి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణాధ్యాపకులకు గౌరవ వేతనం



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో వివిధ సింగరేణి కాలనీల సేవా సెంటర్ లలో నిర్వహించిన వృత్తి విద్యా కోర్స్ ల శిక్షణాధ్యాపకులకు బుధవారం సింగరేణి ప్రధానకార్యాలయంలో జిఎం పర్సనల్ వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తన ఆఫీస్ ఛాంబర్ లో గౌరవ వేతన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సామాజిక భాధ్యతగా సింగరేణి గృహిణులకు పరిసరప్రాంత మహిళలకు ఎన్నో వృత్తి విద్యాకోర్స్ లు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదనీ, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్పొరేట్ ఏరియా పరిధిలోని సుజాతనగర్, హనుమాన్ బస్తి, సింగరేణి హై స్కూల్, ఎండి క్వార్టర్స్ లోని మహిళలకు మగ్గం, టైలరింగ్ ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చిన పి.సుజాత, ఏ.ఇందిర, టి.పద్మావతి, ఎస్‌కే.రహిమున్నీస, బి.సాయి, హర్షిణి, లకు చెక్కుల రూపంలో పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం పర్సనల్ ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కో ఆర్డినేటర్ ఇజాజ్ అహ్మద్ షరీఫ్ శిక్షణాధ్యాపకులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చన



**ప్రజాపక్షం/మణుగూరు:** వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మ వారి జయంతి సందర్భంగా మణుగూరు వాసవీ క్లబ్, వనితా వైభవం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. గుట్ట మల్లారంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో అమ్మవారికి పంచామృతాభి షేకం నిర్వహించి, అనంతరం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజారి ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దోసపాటి నాగేశ్వర రావు, మణుగూరు వాసవీ క్లబ్ ప్రతినిధులు శ్యామ్, బొగ్గవరపు అంజలి, ఐపిసి బండారు నర్సింహారావు, జిల్లా పీఆర్ఓ కడవెండి విశ్వనాథ గుప్తా, జిల్లా జాయింట్ సెక్రటరీ శేషుబాబు, దోసపాటి స్వర్ణ, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చిత్తలూరి రమేష్ బాబు, జిల్లా ఆర్య వైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు ఉమ, నాగరత్న మణి, వడియాల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో కార్మికుల ప్రాణ త్యాగంతో కార్మిక హక్కులు సాధించాం



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** ఎందరో కార్మికుల ప్రాణ త్యాగంతో కార్మిక హక్కులు సాధించటం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ పేర్కొన్నారు. రోజుల తరబడి కార్మికులను విరామం లేకుండా పరిశ్రమల్లో వెట్టిచాకిరి చేయించుకుంటూ పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న తరుణంలో 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో పుట్టిన కార్మికుల పోరాటంలో వేలాది మంది కార్మికులు పోలీస్ కాల్పుల్లో మరణించారని, వారి ప్రాణత్యాగంతోనే రోజులు పోయి గంటలు పని దినాలుగా మారిందని, పనికి తగ్గ వేతనం లభిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో మేడే సందర్భంగా కొక్కిరేణి స్టేజిలో తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్లో బత్తుల రాధాకృష్ణ, చీమ రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి చావా వెంకట్రావు, సిపిఐ మండల నాయకులు గంటా వీరయ్య, పల్లెల పెద్దరాములు, మేడ బంగారి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ వెంటే బడుగు, బలహీన వర్గాలు

**-దళితకాలనీల అభివృద్ధి, మౌలిక వసతులకోసం కృషి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** నియోజకవర్గ పరిధిలోని దళిత, గిరిజన కాలనీలు, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, అయన కృషికి సహకారం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణపరిధిలోని పాత కొత్తగూడెం ఎస్సి కాలనీ పార్టీ శాఖా సమావేశం నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. గ్రామాలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులకె పేదలు కష్టాలు తెలుసని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీ వెంటే పేద, బడుగు, బలహీన వర్గాలు ఉంటారని, పార్టీకి వారే బలమన్నారు. సమస్యలను గుర్తించి చైతన్యవంతమైన ఉద్యమాలు, పోరాటాలు చేయడం ద్వారానే పరిస్కారం లభిస్తుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో భవాని, కిలారు ప్రసాద్, కళ్లకుల భాస్కర్, నాగేందర్, రామారావు, బండి మంగ, గుర్రం వెంకటేశ్వర్లు, అంజి, జ్యోతి, సుధాకర్ పాల్గొన్నారు.

# సుశీలమ్మ సంస్మరణ సభను జయప్రదం చేయండి

**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



**ప్రజాపక్షం/బోనకల్:** పీడిత ప్రజల ఆశాజ్యోతి, అమరజీవి తూము ప్రకాశరావు సతీమణి, రాయన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్‌లో గ్రామ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో సుశీలమ్మ సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహాక సమావేశం బుధవారం నిర్వహించారు. ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి, తూము ప్రకాశరావు స్మారక స్థూపానికి పూల మాలలు వేసి బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. 1983వ సంవత్సరం జూన్ 27న పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నాడన్న కారణం చేత ప్రత్యర్థుల చేతిలో తూము ప్రకాశరావు హత్యకు గురయ్యారని అన్నారు. నాటి మధిర తాలుకాలో సిపిఐ బలోపేతం చేయడానికి ప్రకాశరావు ఏనలేని కృషి చేశారని అన్నారు. ఆయన మరణం అనంతరం సుశీలమ్మ కడవరకు కమ్యూనిస్టుగా నిలబడి భర్త ఆశయాలను కొనసాగించారని అన్నారు. 20062013వ మధ్యకాలంలో రాయన్నపేట గ్రామ సర్పంచ్‌గా గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. 40 సంవత్సరాల క్రితం తన భర్త మరణించిన తన ఇద్దరు ఆడపిల్లలతో పాటు, కుమారుడిని తీర్చిదిద్దడంలో సఫలీకృతురాలు అయిందన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి కడవరకు కమ్యూనిస్టుగా నిలిచిన తూము సుశీలమ్మ జీవితాన్ని నేటి తరానికి తెలియజెప్పడానికి ఈ నెల 11న రాయన్నపేటలో సంస్మరణ సభను గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఆత్మీయ అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్, విశిష్ట అతిథులుగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎంఎల్‌సి, టిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్‌రావు, టిడిపి జిల్లా పార్లమెంటరీ ఇంచార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాధంలు పాల్గొని ప్రసంగించనున్నారని, వీరితో ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యకర్తలు, నాయకులు, సానుభూతి పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుశీలమ్మ తనయుడు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, ప్రకాశరావు సోదరులు తూము కోటయ్య, సిపిఐ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, నాయకులు తోటపల్లి ఆనందరావు, వల్లెబోయిన వీరభద్రం, ఏదుళ్ల సత్యం, తూము గిరమ్మ, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప క్షేత్రం షిరిడి సాయి మందిరం 16వ వార్షికోత్సవం

**పాల్గొన్న పొంగులేటి సుధాకర్‌రెడ్డి**

**ప్రజాపక్షం/వైరా:** వైరా శాస్త్రనగర్లోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం, షిరిడి సాయి మందిరం 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి సాయిబాబా దేవాలయం నిర్మాణ ధాత బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి పొంగులేటి మహేందర్‌రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈస ందర్భంఆ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలోని సాయిబాబా దేవాలయం నిర్మించి వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రధాని మోడీ సారధ్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారతదేశ సైనికులు చేస్తున్న యుద్ధం విజయవంతం కావాలని వారికి మనోధైర్యం కల్పించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో హరిహరసుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు, నిర్వాహకులు పెనుగొండ రామారావు, రంగా జనార్ధన్, పొంగులేటి మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు జన్మించడం అదృష్టంగా భావించాలి



**ప్రజాపక్షం/కామేపల్లి:** ఆడపిల్లలు జన్మించడం అదృష్టంగా భావించాలని మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొమ్మినేపల్లిలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన లాకావత్ అశోక్, రాధా దంపతులను శాలువా కప్పి ఆయన ఘనంగా సత్కరించి, స్వీట్ బాక్స్, ప్రశంసా పత్రం అందించారు. జన్మించిన ఆడబిడ్డలకు దుస్తలను సైతం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రతి తల్లిదండ్రులు మగ పిల్లతో సమానంగా పెంచాలని, వారికి సమాన హక్కులు కల్పించాలని కోరారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం, చదవ నిద్దాం, ఎదగనిద్దాం అన్నారు. సమాజంలో ఆడపిల్లల అభివృద్ధి, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జి రవీందర్, సిడిపిఓ దయామని, ఎంపీవో పి ప్రభాకర్ రెడ్డి, ముచ్చర్ల సెక్టార్ సూపర్వైజర్ జి కృష్ణకుమారి, పంచాయితీ కార్యదర్శి జి శంకర్, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఆడపిల్లలను ఇంటికి పరిమితం చేయకుండా చదివించాలని ఆడపిల్ల చదువు ఇంటికి వెలు గు అవుతుందని అప్పుడే దేవం కూడా బాగుపడుతుందని ఏసిడిపిఓ ఎం ఉషారాణి అన్నారు. మండల పరిదిలోని అన్నవరంలో ఉప్పతల యమున, రాజా దంపతులకు కీర్తశ్రీ, వంశికా ఆడపిల్లలు పుట్టినందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం బుధవారం మాఇంటి మణిదీపం కార్యక్రమంలో బాగంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లితండ్రులకు గౌరవంగా స్వీట్ బాక్సు, ప్రశంసా పత్రం తోపాటు శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు ఆడపిల్లలు చదువుకుంటే కుటుంబంలో జ్ఞానజ్యోతిని వెలిగిస్తారని చిన్ననాటినుంచే అత్యున్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని లక్ష్య సాధన కోసం కృషిచేయాలని అన్నారు. ఆడపిల్లల సంఖ్య పెరగడం వలన సమాజంలో లింగసమతుల్యత మెరుగవుతుందని తెలిపారు. ఆడపిల్లలవలన కలిగే ప్రయోజనాలగురించి వివరించారు. యమున తల్లితండ్రులు ఓర్సు భిక్షం, అరుణలను సన్మానించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ డిరాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ పుష్పావతి, ఆదిలక్ష్మి, ఆశ, పుష్ప, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుట్టడం వరం



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** సమాజంలో మహిళలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుంటున్నారని, ఆడపిల్ల జన్మిస్తే భారంగా భావించకుండా బాధ్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్‌ను కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారి ధనసరి పుల్లయ్య అన్నారు. మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయతీ బోడతండాకి చెందిన బోడ అనిల్, భూమిక దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ పిల్ల జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని కోరారు. అబ్బాయిలతో సమానంగా ఆడ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం ప్రోత్సాహాలు అందచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ నారెడ్డి సీతారాంరెడ్డి, ఎసిడిపిఓ ఉదయశ్రీ, అంగన్వాడీ కార్యకర్త సారిక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల చివరి కల్లా కొనుగోళ్ళు పూర్తి చేస్తాం



**ప్రజాపక్షం/కల్లూరు:** ఈనెల చివరి కల్లా ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేస్తామని ఆర్డిఓ రాజేంద్ర తెలిపారు. రెవెన్యూడివిజన్ పరిధిలోని వేంసూరు, సత్తుపల్లి, కల్లూరు,తల్లాడ, పెనుబల్లి మండలాల్లో ధాన్యం కొనుగోళ్ళను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఆర్డిఓ పేర్కొన్నారు. తహశీల్దార్‌లతో డీసీఎంఎస్ ఐకెపి పిఏసిఎస్ లు ద్వారా సమీక్షలు నిర్వహించి కొనుగోళ్ళు పూర్తిచేస్తామని ఆర్డీవో వివరించారు. రైతులు సమన్వయంతో ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలు పరిశీలన



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ళ ప్రదేశాన్ని కల్లూరు ఆర్డీవో రాజేందర్ బుధవారం తనిఖీ చేపట్టారు. పెనుబల్లి మండలంలోని రామచంద్రరావు బంజర్, కుప్పెనకుంట్ల, కే డబ్ల్యూ చౌడవరం, తాళ్లపెంట గ్రామాలల్లోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల అర్హతలను వివరాలను సేకరించి తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఇతర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్**



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** గంగారం మాజీ సర్పంచ్ సత్తుపల్లి నియోజక వర్గ జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచమళ్ల సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని జావిద్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నగర కాంగ్రెస్ పార్టీ తరుపున సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం సత్యనారాయణ చేసిన సేవలు మరువలేనివన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణిదీపాలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణిదీపాలని ఆడ పిల్లల సంరక్షరణ బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధవారం నిర్వహిస్తున్న మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం మండలం జింకలతండా గ్రామంలో బేగం కుటుంబ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు ఆడ పిల్లలను పుట్టనిద్దాం ... పెరగనిద్దాం అనే నినాదంతో ముగ్గులు వేసి కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. బేగం షరీఫ్ దంపతులకు 25 మార్చి 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి వారి ఇంటికి వచ్చిన కలెక్టర్ పాప తల్లిదండ్రులతో కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్ సర్టిఫికెట్స్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడ పిల్లలే ఇంటికి మణిదీపాలని ప్రస్తుత యుగంలో అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదని నిరూపిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టిన జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి మంచి సందేశం అందించాలని తెలిపారు. మహాలక్ష్మి పుట్టినందుకు



శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖాధికారి రాంగోపాల్ రెడ్డి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, అంగన్‌వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మహోత్సవం





**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో గల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మందిరం నందు స్వామి వారి ఆరాధన మహోత్సవం బుదవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్షల నరసింహచారి మాట్లాడుతూ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన శాసనకర్త జాతి మత కుల బేత రహిత సంఘ సంస్కర్త విరాట్ స్వరాట్ సామ్రాట్ స్వరూపులైన రహిత సంఘ సంస్కర్త విరాట్ స్వరాట్ సామ్రాట్ స్వరూపులైన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారు లోక కళ్యాణం కోసం వైశాఖ శుద్ధ దశమి నాడు సచ్చిదానంద స్వరూపుడై పై చూపు నిలిపి తపోవజ్ఞానముతో జీవ సమాధి ప్రవేశం చేశారు. స్వామి వారు జీవ సమాధి తపోవనిష్ఠ పొంది నేటికి 332 సంవత్సరాలు అవుతుంది. స్వామి వారి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా అయ్యప్పస్వామి ఆలయం దగ్గర గల చింతోజు నాగేశ్వరరావు ఇంటి దగ్గర స్వామి వారి చిత్రపటం, ధ్వజమునకు పూజలు నిర్వహించి ద్విచక్ర వాహనాల ర్యాలీతో ఊరేగింపుగా బయల్దేరి శాంతినగర్, సత్రం బజార్, గాంధి చౌక్, కూరగాయల మార్కెట్, బ్రాహ్మణపల్లి, రింగు రోడ్డు మార్గం ద్వారా స్వామి వారి మందిరమునకు చేరుకున్నారు. ఊరేగింపుగా తీసుకొచ్చినటువంటి స్వామి వారి ధ్వజమును స్వామి వారి మందిరం దగ్గర ప్రతిష్ట చేశారు. స్వామి వారి మందిరం దగ్గర ఏర్పాటు చేసిన మండపంలో స్వామి వారి జీవ సమాధి వద్ద చింతోజు నాగేశ్వరరావు దంపతులచే పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల తర్వాత స్వామి వారి జీవ సమాధిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి, మండల అధ్యక్షులు రుద్రాక్షల నరసింహాచారి దంపతులు తూమాటి వీరబ్రహ్మాచారి, బండారు అనంతాచారి, తూమాటి శ్రీరాములు, సజ్జనపు పర్వతాచారి, తాటికొండ నాగేశ్వరరావు, శోభనాచారి, రంగు శ్రీనివాసచారి, ఎలగందుల రమణాచారి, దంతోజు వెంకటాచారి, చిట్టోజు నాగేశ్వరరావు, దోనోజు సుబ్బారావు, కృష్ణ, మోదేపల్లి అప్పారావు, అర్చకులు రంగు పాపాచార్యులు పూజలు నిర్వహించారు. ఇంకా కూరగాయల వ్యాపారులు అలాగే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్న ప్రసాదం స్వీకరించారు.

# వైరా లయన్స్‌క్లబ్ 20వ అధ్యక్షునిగా బుచ్చి రామారావు



**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షుడిగా క్లబ్ సీనియర్ సభ్యులు ఏదునూతల బుచ్చిరామారావు 2025–26 సంవత్సరానికి గాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వైరా క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. వైరాలో శ్రీసాయి మందిరంలో బుదవారం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో బుచ్చిరామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. 2025–26 సంవత్సరానికి గాను లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా వై.బుచ్చిరామారావు, ఉపాధ్యక్షులుగా రంతఅ సత్యనారాయణ, రెండో వైస్ ప్రెసిడెంట్‌గా ఏపూరి రాజారావు, సెక్రటరీగా చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా గద్దె నీరజ, జీఎస్టీ కోఆర్డినేటర్‌గా కన్యదారి హనుమాయమ్మ, జిఎంటి కోఆర్డినేటర్‌గా కొల్లా రాంబాబు, జిఈటి కోఆర్డినేటర్‌గా షేక్ లాల్‌మహ్మద్, క్లబ్ పిఆర్‌వోగా పులి కృష్ణార్జున్‌రావు ఎన్నికైనట్లు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా 19 సంవత్సరాలు పూర్తిచేసుకొని 20వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ఆయన హర్షం ప్రకటించారు. వైరా లయన్స్‌క్లబ్ గొప్ప చరిత్ర కలిగిందని, అందుకు పూర్వపు అధ్యక్షులు సహకారం క్లబ్ సభ్యులు అంకితభావంగా పనిచేయడం వలన క్లబ్‌కు చాలా గర్వకారణం అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం క్లబ్‌కు ఆదర్శంఅ నిలిచిందని అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్‌వైరా అంతర్జాతీయ స్థాయిలోనే అగ్రగామిగా నిలిచిందని, కోట్లాది రూపాయలతో పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టి రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్ననలు పొందిందని అన్నారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ , జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్‌చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, మాదినేని సునీత, గజ్జల కృష్ణమూర్తి, డాక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు కట్ల సురేష్, నల్లమోతు లక్ష్మీ నారాయణ, మాదినేని దుర్గాప్రసాద్, వీరారెడ్డి, నంబూరి రామారావు, కొమిరిశెట్టి శ్రీధర్, దాసు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ, మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# పురుగుల మందు తాగి యువకుడి మృతి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మద్యం త్రాగవద్దు అని మల్లి మందలించినందుకు మనస్ధాపం చెంది పురుగులు మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దురు మార్కోడు గ్రామంలో చోటు చేసుకుంది. ఈవిషయంపై పోలీసులకు మృతుని బాబాయి బొమ్మల గౌరయ్య ఫిర్యాదులో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొమ్మల సంజీవరావు(26) పెద్దురు మర్కోడు గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం సేవించి ఇంటికి రాగ ఎందుకు రోజు మద్యానికి అలవాటు అయి ఏ పని చేయకుండా తిరుగుతున్నావు అని తల్లి బొమ్మల కనకమ్మ మందలచింది. దీంతో మనస్థాపానికి చెందిన బొమ్మల సంజీవరావు ఈనెల 4వ తేదీన గుర్తు తెలియని గడ్డి మంది త్రాగ్గగా వెంటనే కుటుంబ సభ్యులు కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి, వైద్యం అందిస్తుండగా ఈనెల 6వ తేదీన రాత్రి 7గంటలకు మృతి చెందాడని తెలిపారు. ఈవిషయంపై ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ ఎం సోమేశ్వర్ కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారు.

# శేఖర్ దాహన సంస్కారాలకు, దశ దిన కర్మలకు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మల్కాపురి శేఖర్‌కు మిత్రబృందం ద్వారా దహన సంస్కారాలకు, దశ దిన కర్మలకు రూ 50వేలను, 1 క్వింటా బియ్యం ఆళ్లపల్లి మండల మిత్రులు, యువత, శ్రేయోభిలాషులు, రేపు ఎల్లయ్య, నవీన్, భిక్షం, ఫాయుమ్ సోషల్ మీడియా ద్వారా తెలపడంతో మిత్రులందరు సకాలంలో స్పందించి వెంటనే తోచినంత ఆర్థిక సహాయం చేయగా, అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రులారా ఆళ్లపల్లికే గర్వకారణం మీరు చేసిన ఆర్థిక సహాయం, మీరు చూపిన దాతృత్వం జిల్లాలోనే ప్రజలను ఆలోచింప చేసింది. ఇలా కూడా మిత్రులు సహాయ పడతారా అని వారి బంధువులు సంతోషంతో ఉప్పొంగి కన్నీరు పెడుతున్నారని తెలిపారు. ఒక పేద వాడు మల్కాపురి దహన సంస్కారాలు దశ దిన కర్మలను ఎలా చేస్తారు అనుకున్నారు. కానీ మిత్రులు సోషల్ మీడియా ద్వారా ఆర్థిక సహాయం కావాలని కోరినప్పుడు మిత్రులు మండల వ్యాప్తంగా స్పందించి ఫోన్ పే ద్వారా 50వేల రూపాయలను , క్వింటా బియ్యం అందించారని, ఇది నిజమైన మిత్ర ధర్మని అన్నారు. ఇది దాతృత్వం అంటే ఎవరమైన ఒక నాడు చనిపోయే వారమే కానీ ఇలా ఉన్నంతలో సాయం చేయడం అనేది అందరి వల్ల కాదని, అ కొందరిలో మనం వున్నాం మిత్రులారా హదయ పూర్వక ధన్యవాదములు సహాయం చేసిన వారికని తెలిపారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం సరికాదు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** రాజీవ్ యువ వికాస పథకానికి సిబిల్ స్కోర్ తప్పని సరి చేయడం సరికాదని ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున అన్నారు. బుధవారం అశ్వాపురం ఆటో స్టాండ్ వద్ద ఆటో కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిబిల్ స్కోర్ ఆధారంగా అమలు చేయడం వలన ఆటో కార్మికులు ఇబ్బందులకు గురి అవుతారని, ఇప్పటికే బ్యాంకు బాధితులుగా మారిన ఎంతో మంది ఆటో కార్మికుల కుటుంబాలు గతంలో తీసుకున్న లోన్లు, వాటికి సంబంధించిన చెల్లింపులు కట్టని కారణంగా వారి సిబిల్ స్కోర్ దెబ్బ తినడం జరిగిందన్నారు. ఇప్పుడు అదే సిబిల్ స్కోర్‌ను రాజీవ్ యువ వికాస పథకానికి అర్హతగా మారుస్తే, దాదాపు ఎంతో మంది ఆటో కార్మికుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్ వలన ఆటో కార్మికులకు జీవన ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలను పోషించుకోలేక, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్న ఆటో కార్మికులకు సిబిల్ స్కోర్ వంటి అడ్డంకులను తొలగించాల్సిన అవసరం ఉందని, రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అయినా ఆటో కార్మికులను ఆదుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలలో ఒకటైన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు ఈ పథకం ద్వారా అయినా వారి కుటుంబాలు మెరుగుపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ఏఐటియూసి మండల నాయకులు బోయిళ్ళ రమణయ్య, మాదా రాంబాబు, కొము రాంబాబు, మడిపల్లి రమేష్, బోయిళ్ళ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మైనార్టీ దరఖాస్తుదారులకు ముఖాముఖి



**ప్రజాపక్షం/ఇల్లెందు:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసంలో భాగంగా మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు నేడు ఉదయం 11గంటల నుంచి మామిడిచెట్ల బడి వద్ద గల మెప్మా కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారుల సమక్షంలో ముఖాముఖిలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సీ.హెచ్.శ్రీకాంత్ పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకున్న మైనార్టీలు వారి ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను తీసుకుని హాజరుకావాలని సూచించారు. ఆయా బ్యాంకర్లు దరఖాస్తుదారుల ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, కుల, ఆదాయ, వృత్తి నైపుణ్య ధృవీకరణ పత్రాలను పరిశీలిస్తారని తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**-జాబితాలో పేరు లేని వారు ఆందోళన పడవద్దు**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/పినపాక:** రానున్న మూడు, నాలుగేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికి ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోని గొట్టెల గ్రామానికి చెందిన ఇర్పా లక్ష్మి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ ఆయన చేసి, పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కాలంలో 20లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే ధైర్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్లుగా ఇళ్లు లేక పేద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 3500 ఇల్లతో పాటు మరికొన్ని ఇల్లును మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని అన్నారు. లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హత లేని జాబితాను సిద్ధం చేస్తే అధికారులపై చర్యలు ఉంటాయని, ఇల్లు నిర్మించే క్రమంలోనూ మధ్యలోనే నిలిపివేస్తామని హెచ్చరించారు.ప్రతి సోమవారం లబ్దిదారుల ఖాతాల్లో బిల్లులను జమ చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి పార్టీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, ప్రజలకు మంచి చేస్తే కూడా ఓర్వలేక ప్రతిపక్షాల నేతలు విమర్శిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్, ఎంఎల్సి బాలసాని లక్ష్మి నారాయణ, బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కోర్సా ఆనంద్, స్పెషల్ ఆఫీసర్ తాతారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, డిఎల్పివో సుధీర్‌కుమార్, తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్‌కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం


**-మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. రూ. 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవన మౌలిక సదుపాయ, కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులు రూ. 2.33 కోట్లతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు సిఆర్ఆర్ నిధులు కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్‌మి ల్లు నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బిటి రోడ్ల నిర్మాణ పనులకు సిఆర్ ఆర్ నిధులు రూ.1.10 కోట్లతో ఎస్సి కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు లేకుండా చూసుకోవడం, రోడ్ల ఆక్రమణలు జరగకుండా చూడాలన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్డు విస్తరణ చర్యలు తీసుకుంటామన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నాగపూర్ నుంచి అమరావతికి జాతీయ రహదారి వస్తుందని భూములు కోల్పోయే రైతులకు ముందు రూ. 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే తాను కోట్లడి రూ. 35 లక్షలు ఇప్పించానని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ వస్తుందని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడ ఎకరానికి రూ. 35 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని కేంద్ర ప్రభుత్వంతో తాను కోట్లాడి ఇప్పించానని తెలిపారు. ఇదే జాతీయ రహదారికి ఆంధ్ర ప్రదేశ్‌లో భూ సేకరణ పరిహారం క్రింద రూ. 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెంలోనే రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాలను నిర్మిస్తున్నామని అన్నారు. అంతకు ముందు మంత్రి వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఆర్డివో జి. నర్సింహారావు, ఆర్అండ్‌బి ఎస్ఈ యాకూబ్, జిల్లా మత్స్య శాఖాధికారి శివప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంచేలా బడిబాట నిర్వహించాలి

**- ప్రభుత్వ పాఠశాలలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** జిల్లా సంఖ్య పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలపై సంబంధిత అధికారులు ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఉపాధ్యాయులను మండలంలో ఎప్పటికప్పుడు సమీకరించుకోవాలని ఆమె తెలిపారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని ప్రధానోపాధ్యాయులకు ఆమె సూచించారు. బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏఏ పాఠశాలల్లో చదువుతున్నారు, ప్రభుత్వ పాఠశాలలకు తీసుకు వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయాలు, సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ, సిఎంవో రాజశేఖర్, ఏఎంవో రవికుమార్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కెజిబివి ప్రత్యేకాధికారులు, ఎంపిడిలు, ఏపిఎంలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖకు ఆస్తినష్టం రూ. 80,000



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, పెద్ద కోరుకొండి, బత్తులపల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో మంగళవారం సాయంత్రం అకాల వర్షం గాలి దుమారం కు ఆస్తి నష్టం రూ. 80,000 కలిగినట్లు విద్యుత్ అధికారులు వెంకట్, రామ్‌రెడ్డి లు తెలిపారు. దారుక బంజర్ మూడు, చిన్న కోరుకొండి మూడు, ఒకటి వెస్ట్ లో కారం లో ఒకటి, మొత్తం 8 విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్లు వెంటనే వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంపై చర్యలు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర ఐకెపి కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ళలో నాణ్యత పాటించకపోవడంలో లారీలు సరైన సమయంలో తెప్పించకపోవడంతో రైతులు ఆందోళన, నిర్వహణలో నిర్లక్ష్యం తదితర కారణాలతో సంబంధిత కలెక్టర్ ఐకెపి పిడిని ఆదేశించడంతో విచారణ అనంతరం ఇన్చార్జిలైన సిసి, కొనుగోలు కేంద్రం కమిటీ అయిన వారిని సస్పెన్షన్‌కు గురిచేస్తూ పిడి సన్యాసయ్య ఆదేశాలుఇచ్చినట్లుఏపిఎంరాంబాబు తెలిపారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని యజ్ఞ నారాయణపురం గ్రామానికి చెందిన మరిగంటి శేషాచార్యులు (59) ఇంటి నుంచి తమ అవసరాల నిమిత్తం బుధవారం కల్లూరు వచ్చినట్లు అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద పాఠశాల సమీపంలో వడ దెబ్బకు గురై మరణించినట్లు బంధువులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు.

## విద్యుతాఘాతానికి గురై ఆవు మృతి



**ప్రజాపక్షం /భద్రాద్రి కొత్తగూడెం :** మండల పరిధిలోని రంగాపురం గ్రామ శివారు ప్రాంతంలో మేతకు వెళ్లిన ఆవు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. రంగాపురం గ్రామానికి చెందిన మాలోత్ బాలు పశువులు మేత కెళ్లిన సమయంలో విద్యుదాఘాతం సంభవించింది. 11 కేవీ ఇన్సులేటర్ ఫెయిల్ అయ్యి వైర్ తెగిపడి, విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందినట్లు గ్రామీణ ఏఈ రవీందర్ తెలిపారు. పశు వైద్య సిబ్బందితో పంచనామా, శవ పరీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ మార్గదర్శకాలననుసరించి నష్ట పరిహారం అందిస్తామని ఏఈ తెలిపారు. పాడి ఆవు మృతి చెందడంతో బాలు కుటుంబం విషాదంలో మునిగింది.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడి మృతి

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన పరిష బోయిన లక్ష్మయ్య (55) బుధవారం నాడు తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పరీక్ష లక్షమయ్య గీత వృత్తినే ఎంచుకొని కల్లు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడడంతో గుర్తించిన స్థానికులు గుడుంబా సభ్యులకు తెలియపరిచి ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. గీత వృత్తినే ప్రధాన జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న కుటుంబానికి లక్ష్మయ్య మరణం తీరని లోటుగా మిగిలిపోయింది. లక్ష్మయ్య మరణంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని చేగొమ్మ మరియు జీళ్లచెరువు ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సివిల్ సప్లయిస్ డిఎం శ్రీలత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. బస్తాలు మరియు లారీలను అవసరానికి అనుగుణంగా పంపిస్తామని తెలియజేశారు. తేమ శాతం రాగానే కాటాలు వేయించి కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని సెంట్రల్ ఇంచార్జ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాణి, చేగొమ్మ పిఏసిఎస్ సీఈవో రామకృష్ణ చారి, ఏఈఓ రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు అల్లాడుతున్న ధాన్యం రైతులు



**ప్రజాపక్షం/వైరా:** అకాల వర్షాలతో ధాన్యం రైతులు అల్లాడుతున్నప్రభుత్వం అధికారులు స్పందించడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం వైరా మండలంలో ఈదురు గాలులతో వచ్చిన వడగండ్ల వానతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈస ందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,మ ండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, రైతు ప్రముఖులు చింతనిప్పు మురళి మాట్లాడుతూ వైరా వ్యవసాయ మార్కెట్‌లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన ధాన్యం ఆరబెట్టే దాకావర్షం నీరు బయటకు పోయే అవకాశం లేక ధాన్యం మొత్తం తడిసి పోయిందన్నారు. అనేక సంవత్సరాలు నుంచి మార్కెట్ అధికారులు దృష్టికి తీసుకొచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు దృష్టి సారించి ధాన్యం కొనుగోలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు, రైతులు హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకట్, సామినేని గోవిందరావు, అమరనేని వెంకటేశ్వరరావు, ఆళ్ళ శ్రీనివాస్, కొణిదెన రాజేంద్రప్రసాద్, ధర్మారావు, నల్లమోతు రాజాబాబు, ప్రసాద్, కృష్ణ, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.